తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 20 అక్టోబర్ 2024 | పేజీలు : 20

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 26వ తేదీకి వాయిదా

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిపడింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే, కేబినెట్ మీటింగ్ వాయిదాపడడానికి కారణాలు తెలియరాలేదు. అయితే, కేబినెట్ మీటింగ్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# దొంగ నాటకాలు ఆపండి

## గులాబీ నేతలకు వార్నింగ్

- తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదు
- గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగింది
- అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టాం
- గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుంది
- మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ
- 89మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు
- పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుంది
- మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డు రావడం సంతోషంగా ఉంది
- రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్

హైదరాబాద్

హైదరాబాద్ లోని చార్మినార్ వద్ద శనివారం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినం సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే సద్భావన అవార్డుకు ఎంపికైన గీతారెడ్డిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ పాలనలో పేదలకు అన్యాయం జరిగే ప్రసక్తే లేదన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో పేదలకు అసలైన అన్యాయం జరిగిందని, అందుకే రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది తాము అధికారం చేపట్టామన్నారు. గాంధీ కుటుంబం ఉంటేనే దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని, మహిళలకు రిజర్వేషన్ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు.ఇక బీఆర్ఎస్ పై ఈ సంధర్భంగా రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు. నిన్న కేటీఆర్, హరీష్ రావులు చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ.. - మిగతా2లో

# జనవరిలో రైతు భరోసా

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూ స్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన చేసింది. అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిసితుంది. తాజాగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీని ఈ నెలలోపు పూర్తి చేస్తామని అన్నారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారని, వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదని అన్నారు. ఈ సమస్యలను పూర్తి చేసిన తరువాత రూ.2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీని విడతల వారీగా చేస్తామని అన్నారు. అయితే రైతు భరోసా ఎప్పుడు ఇచ్చే అవకాశం ఉందంటే? తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో 'రైతు బంధు' పథకాన్ని తీసుకొచ్చింది.వ్యవసాయ రైతులకు పెట్టుబడి సాయం కింద పంట వేసుకునే ప్రారంభంలోనే అందించాలని - మిగతా2లో



# దొంగ నాటకాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం మొత్తం దోపిడీ చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. తాము హైదరాబాద్ నగర వాసులకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకూడదని, చెరువులలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రాను ప్రవేశపెట్టామన్నారు. హైడ్రాను చూసి భయపడేవారు ఎవరో కాదు ఆక్రమణలకు పాల్పడిన వారేనన్నారు. కుంటలలో, నాలాలలో గృహాలు కట్టుకుంటే వరదలు వచ్చిన సమయంలో ఇబ్బందులు పడేది కూడా ప్రజలేనని గమనించాలన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ అన్నారు. అలాగే కేటీఆర్, హరీష్ రావులు తమ ఫామ్ హౌస్ లు కాపాడుకోవడానికి, పేదలను ముందు ఉంచుతున్నారన్నారు. మూసీ బాధితులకు తాము ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నా కూడా బీఆర్ఎస్ నేతలు సహించలేక పోతున్నారన్నారు. అన్నీ లంగా మాటలు.. దొంగ నాటకాలు చేస్తూ బుల్డోజర్ లకు అడ్డంగా తగులుతామని చెబుతున్నారని, కానీ నేను కూడా అవసరం లేదు.. మా సీనియర్ నాయకుడు హనుమంతరావు చాలన్నారు. హరీష్ రావు చెప్పులు మోసే రకమని, తన ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడ్డ రోజులు మరచిపోయావా అంటూ హరీష్ రావును ఉద్దేశించి ప్రసంగించారు. మూసీ పునరుజ్జీవం కోసం తాము తాపత్రయ పడుతుంటే.. అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అజీజ్ నగర్ లో హరీష్ రావు, జన్వాడ లో కేటీఆర్ ఫామ్ హౌస్ లు ఆక్రమణలకు పాల్పడి నిర్మించారని, వాటిపై నిజనిర్ధారణ కమిటీ వేస్తామన్నారు. పేదప్రజల పక్షపాతిగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ప్రతి హామీని



నెరవేరుస్తుందన్నారు. ఇటీవల ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని, నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, యూనివర్శిటీలు నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తున్నామని, పేదల పక్షాన తానెప్పుడూ ఉంటానని సీఎం రేవంత్ అన్నారు.

**మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారు**

మత సామరస్యానికి ప్రతీక హైదరాబాద్ అని రాజీవ్ నమ్మారన్నారు. గాంధీ కుటుంబం నిర్ణయంతోనే పేదలకు న్యాయం జరిగిందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ ప్రధాని పదవి త్యాగం చేశారన్నారు. దేశం కోసం ఆస్తులు, సంపదను గాంధీ కుటుంబం త్యాగం చేసిందని, పదవులను త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని, పదవులను గొప్ప వ్యక్తులకు ఇచ్చిన ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. 1990లో భారత్ సద్భావనా యాత్రను దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ప్రారంభించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదానం చేశారు. చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. గీతారెడ్డికి అవార్డు రావడం సంతోషంగా ఉందని, గీతారెడ్డికి అవార్డు ఇచ్చిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 2023లో జరిగిన ఎన్నికల్లో తాను పోటీ చేయలేనని గీతారెడ్డి చెప్పారని గుర్తు చేశారు. పేదల అభివృద్ధి కోసం గీతారెడ్డి పని చేశారని ప్రశంసించారు. నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని, హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారని, గండిపేటలో పేదలు ఇళ్ల కట్టుకోలేదన్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారని, కొంత మంది నేతలు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతియ్యాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు లేదన్నారు. అజీజ్‌నగర్‌లో హరీష్‌రావుకు ఫాంహౌస్ లేదా? అని అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ది దోపిడి చరిత్ర అని, చెప్పులు లేకుండా తిరిగిన వారు ఇప్పుడు విమానాల్లో ఎలా తిరుగుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# జనవరిలో రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున అందించాలని నిర్ణయించి.. ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది. అంటే ఎకరాకు ఏడాదికి రూ. 10వేలు అందించింది. అయితే గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతు బంధును రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతామని ప్రకటించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన రైతుబంధును అలాగే అందించింది. ఈ పథకంను ప్రక్షాళన చేయాలని, సాగులేని భూములకు కూడా రైతు బంధు అందుతుందని, అనర్హులను ఏరివేసి అర్హులైన నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని పేర్కొన్నారు. అయితే ఇందు కోసం గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి రైతు అభిప్రాయాలు సేకరించారు. ఇంతలో రైతు రుణమాఫీ చేయడంతో రైతు బంధును చెల్లించలేదు. రైతులు, ప్రతిపక్షాల నుంచి రైతు భరోసా నిధులపై ఒత్తిడి పెరిగింది. ఈ తరుణంలో అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయితే రైతు భరోసా పాత వారికే ఇస్తారా? లేదా 5 ఎకరాల్లోపు ఇస్తారా?అనే చర్చ సాగుతోంది. ఎందుకంటే గతంలో సాగులేని భూములకు కూడా రైతు బంధును పొందారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చేసి అర్హులైన వారికి రైతు భరోసా అందిస్తామని అంటున్నారు. రైతు భరోసాను ఏడాదికి రూ. 15,000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో సగం రూ.7,500 ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం వరికోతలు ప్రారంభం అయ్యాయి. జనవరిలో మళ్లీ పంట వేసేందుకు రైతులు సిద్ధం కానున్నారు. అయితే అప్పుడే రైతు భరోసా నిధులు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి గత పెట్టుబడి సమయంలోనే రూ.7,500 ఇవ్వాల్సి ఉంది. అప్పుడు




రుణమాఫీ చేయడంతో ఆ తరువాత ఒకేసారి రూ.15వేలు అందిస్తారన్న ప్రచారం సాగింది. కానీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటనతో రూ.7,500 చెల్లించే అవకాశం ఉంది.

# పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు










**-ప్రజల వద్దకు న్యాయ సేవ తీసుకెళ్లాలి**

**-కొత్త చట్టాలతో ప్రజలకు ఎంతో మేలు**

**-మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు బేస్**

**-హైకోర్టు న్యాయమూర్తి గౌ. జస్టిస్ విజయసేనారెడ్డి**

**అల్లాదుర్గం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల గుమ్మం వద్దకు న్యాయ సేవలు తీసుకెళ్లాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేనారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్టు ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి విజయసేనారెడ్డికి వేదమంత్రాలతో, వరి వట్టం కట్టి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. నూతన కోర్ట్ కాంప్లెక్స్ ను రిబ్బింగ్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రీటా లాల్ చందు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కోర్టు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు తత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు జరిగిందని ఈ ప్రాంత వాసులకు ఇది ఎంతో శుభదినం అన్నారు. జీవితంలోకి పైకి రావాలంటే కక్షలు కారుణ్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణాన్ని అలవర్చుకోవాలని హితవు పలికారు. మెదక్ జిల్లా శంకరపేట మండలం మా నాయనమ్మ, తాతయ్య ప్రాంత వాసులని నాక్కూడా మెదక్ జిల్లాతో అనుబంధం ఉందని గర్వంగా చెప్పారు. నూతన సివిల్ కోర్టు ప్రారంభించడం వల్ల అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, ప్రాంత వాసులకు సత్వర న్యాయం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు రావడం వల్ల ప్రజలకు ఎంతో మేలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల మెయింటెనెన్స్ కేసులు త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేయాలన్నారు, ఈరోజు నా జీవితంలో సంతోషకరమైన రోజుగా గుర్తుంటుందని తెలిపారు, మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సివిల్ కేసులు పరిష్కరించే విషయంలో నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మెదక్ నర్సాపూర్ జోగిపేట్ నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోళు శాలువాలతో హై కోర్ట్ న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా న్యాయమూర్తి లక్ష్మి శారద, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జడ్జిలు రిట లాల్చంద్, అనిత, బారసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీపతి రావు, దేవతలు ప్రతాపరెడ్డి, పోచయ్య, కృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కావడం ఖాయం

**-మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్**




**అల్లాదుర్గం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. అల్లాదుర్గం సబ్ డివిజన్ అసెంబ్లీ నియోజకవర్గం కావడం ఖాయమని మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ అన్నారు. అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్ట్ శనివారం హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేనా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం లో కోర్టు ఏర్పాటు కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు సత్వర న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం తప్పక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అల్లాదుర్గం తో పాటు టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట్ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని దీంతో ఈ ప్రాంత ప్రజలకు న్యాయపరంగా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి లక్ష్మీ శారద, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, నాయకులు నక్క సూర్య కుమార్, మాజీ ఎంపిటిసి దశరథ్, సంగమేశ్వర్, లతీఫ్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన

**-ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్**

**రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి.**

విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన రాంసాగర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్. సోమవారం నుండి నిర్వహించే పరీక్షల గురించి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై చర్చ. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఏ ఉద్యోగం సాధించాలన్న విద్యా విధానంలో విద్య అర్హత ముఖ్యమని, చిన్ననాటి నుండి తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నోట్ పుస్తకాలను 2,000/- రూపాయలతో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేసినందుకు గాను తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం



పాఠశాల కమిటీ సభ్యులు నూతనంగా పాఠశాలకు వచ్చిన ప్రవీణ్ కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అశ్విని, ప్రభాకర్, స్వామి, రామస్వామి, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, స్వరూప, లక్ష్మి, గీత, శ్యామల, రేణుక, సరోజ, నర్సవ్వ, స్వామి, కృష్ణ, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**అల్లాదుర్గం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మిక దానికి నిర్వహించారు. సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్ను పరిశీలించారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఇంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీ ల లక్ష్యం ఉందని ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎన్ని చేశారని ఆరా తీశారు. నిద్ర మాట్లాడితే హాస్పిటల్ కి వచ్చి రోగులకు సిటిజన్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై లాటిచార్జీని తీవ్రంగా ఖండించిన

**-సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

**రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి**



సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడి దగ్గర శనివారం శాంతియుతంగా ర్యాలీ నిరసిస్తున్న హిందువులపై లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ దేవాలయంపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు. ఉగ్రవాద లక్షణాలు ఉన్న వారిపై లాఠీచార్జీ చేయాలి కానీ ఇలా హిందువుల పైన చేయడం సరైనది కాదన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీయడం మంచిది కాదన్నారు.

# తాండూర్ రూరల్ సిఐగా శ్రీనివాస్ రెడ్డి

**తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :-**



వికారాబాద్ జిల్లా తాండూరు రూరల్ సీఐగా బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదివరకు రూరల్ సిఐగా విధులు నిర్వహించిన అశోక్ ఇసుక అక్రమ రవాణాలో విఫలమయ్యారనే ఆరోపణల నేపథ్యంతో డీఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానములో బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రెడ్డి త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది..

# బొంకూర్ లో మంచినీటి కష్టాలు



**తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి:-**

తాండూర్ మండలం బిజ్వార్ అనుబంధ గ్రామం బొంకూరులో గత నెల రోజులుగా మంచినీటి కష్టాలు తీరడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు గ్రామాల మధ్యలో కాగ్న నది ప్రవాహం ఉండటంతో ప్రతి ఏటా వర్షాకాలంలో రాకపోకలు నిలిచి పోవడమే కాకుండా మంచి నీటి కష్టాలు కూడా అదే స్థాయిలో ఉంటాయంటున్నారు. మంచినీటి సౌకర్యం కోసం బిజ్వార్ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి నదిలో నుండి మంచినీటి సరఫరా చేసేందుకు పంపు మోటార్ ను అమర్చాడు నీటి ఉధృతితో ఆ మోటరు కొట్టుకపోయింది. దీంతో గ్రామ ప్రజలకు మంచి నీటి కష్టాలు మొదలయ్యాయని గ్రామస్తులు చెప్తున్నారు.

# కొండపోచమ్మ చైర్మన్ ఎవరికి దక్కేనో..!

- ఆశల పల్లకిలో కాంగ్రెస్ యువ నేతలు
- మరోసారి అవకాశం కోసం మాజీ చైర్మన్ ప్రయత్నం
- ఎవరికి వారే పెద్దల చుట్టు ప్రదక్షిణలు


**జగదేవపూర్, అక్టోబర్19(ప్రజాజ్యోతి)**



తెలంగాణ రాష్ట్రములోని ప్రసిద్ధి గాంచిన శ్రీ కొండపోచమ్మ ఆలయ పాలకవర్గం లేక అభివృద్ధి కుంటు పడుతుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నేటికి ఆలయ పాలకవర్గం ఏర్పాటు చేయలేదు. గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ ఆలయంతో పాటు నాచారం దేవాలయం కూడా ఉంది. నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని అదిష్టానం ప్రకటన చేసినప్పుడల్లా కాంగ్రెస్ నేతలు నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. పాలకవర్గం ఏర్పాటు కాకపోవడం మూలంగా ఆలయ అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఆలయ చైర్మన్ గిరి కోసం జగదేవపూర్ మండలానికి చెందిన ఇద్దరు యువ నేతలు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు రెండు వర్గాలు ఉన్నాయి. దీంతో ఇద్దరు నేతలు తన అనుచరుడికే చైర్మన్ పదవి రావాలనే ఉద్దేశంతో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నర్సారెడ్డి అనుచరుడికే వచ్చింది. దీంతో ఏట్లాయిన కొండపోచమ్మ ఆలయ చైర్మన్ పదవిని తన వర్గం యువనేతకు దక్కించుకోవాలని శ్రీకాంత్ రావు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది. నాచారం దేవస్థానం చైర్మన్, వంటి మామిడి మార్కెట్, కొండపాక మార్కెట్ కమిటిలు ఇంకా ఏర్పాటు కాలేదు. వీటిని కాకుండా ముఖ్యంగా కొండపోచమ్మ చైర్మన్ పై బండారు శ్రీకాంత్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి గాంధీ భవనం నేతలతో పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీపావళి ముందు లేదా తర్వాత నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆశావహులు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. నర్సారెడ్డి వర్గానికి చెందిన దౌలాపూర్ యువ నేత పేరు ముందుగానే వినిపించినప్పటికి అధికారికంగా మాత్రం ప్రకటన చేయడం లేదు. నర్సారెడ్డి వర్గానికి చెందిన పీర్లపల్లి నేత కూడా తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తుంది. అలాగే గతంలో ఆలయ చైర్మన్ గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూడా చైర్మన్ కోసం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ముగ్గురు ఆశావహులు ఉండడం వల్ల ఎవరికి చైర్మన్ గిరి దక్కుతుందో వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరో వర్గం నుండి తిగుల్ గ్రామానికి చెందిన యువ నేత ఒకరే ఆశించడం వల్ల ఆ వర్గానికి తలనొప్పి లేకుండా పోయింది. ఏదీ ఏమైనా కొండపోచమ్మ ఆలయ చైర్మన్ కోసం పోటీ గట్టిగానే ఉన్నట్లు తెలుస్తుంది. అదిష్టానం మద్దతు..అమ్మవారి ఆశీస్సులు ఉన్నవారికే ఛాన్స్ ఉండే అవకాశం ఉంది.

# పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు భరోసానిస్తున్న కృష్ణ పాడిశెట్టి దంపతుల సేవలు కంప్యూటర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 5 కంప్యూటర్లను విరాళంగా బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి దంపతులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి రిబ్బన్ కట్ చేసి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ..,.. పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు భరోసానిస్తున్న కృష్ణ పాడిశెట్టి దంపతుల సేవలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోశనివారం కృష్ణ పాడిశెట్టి స్థాపించిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్త కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించికెనందుకు ధన్యవాదాలు తెలిపారు. ఖేడ్ పట్టణంలో అడగగానే మూడు పాఠశాలలకు అవసరమైన కంప్యూటర్ ల్యాబ్ లను అందించినందుకు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఖేడ్ నియోజకవర్గానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణ పాడి శెట్టి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నిరుపేద విద్యార్థుల కోసం టెక్నాలతో విద్య విద్యార్థులకు ఎంతగాన అవసరమని, విద్య ద్వారానే నారాయణఖేడ్ అభివృద్ధి చెందుదని ప్రతి స్వచ్ఛంద సేవ సంస్థలను ఆహ్వానించి ప్రతి మండల కేంద్రంలో కంప్యూటర్ విద్య విధానాన్ని అమలు చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్ష లాగా తయారవుతున్న విద్యను, పేద కుటుంబానికి అందించడం లక్ష్యంగా ముందుకెళ్తున్నానన్నారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలంటే అదేవిధంగా సాధ్యమన్నారు. అనంతరం కృష్ణ పాడిశెట్టి విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. కంప్యూటర్ యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కంప్యూటర్ రంగం ధరణి ప్రపంచంలో నలుమూలలు జరుగుతున్న సాంకేతికను తెలుసుకోవచ్చు అన్నారు. విద్యార్థులకు పలు రకాల ప్రశ్నలు వేయగా విద్యార్థులు చెప్పిన సమాధానానికి విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి మాధవి , ఫణి కుమార్ , అడ్వర్టైజర్ మెరియన్ పాలి వ్యాపారవేత్త శ్రీమతి అమూల్య రెడ్డి, బ్రైట్ సైడ్ ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ కోరుకొండ, సూర్య జిడ్డు, అభిలాష్ పెరుమాండ్లు, వంశీ కంచం, ఈశ్వర్ పినిగళ్ళ,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద, హనుమాండ్లు కౌన్సిలర్లు, జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలి: ఎస్ఐ కుర్మయ్య





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):

శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం పాతర్చేడు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై నర్వ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుర్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండు లీడర్స్ లక్షణాలు పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే తాను అనుకున్న లక్ష్యం పై ఇప్పటి నుండి దృష్టి సారించాలని తెలిపారు. స్కూల్లో చదువుని నెగ్లెట్ చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని కావున ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని తెలిపారు. లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని చాలామంది ఇప్పుడు రీల్స్ చేస్తూ సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని సెల్ ఫోన్ ని కొత్త కొత్త నూతన విషయాలు తెలుసుకోవడానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా రీల్స్ చూస్తూ, చేస్తూ కాలాని వృధా చేసుకోరాదు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు కావున బాగా చదువుకోవాలని, ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదవీ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో అట్టహాసంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ









-ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్19:

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.ఎం. కప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం.కప్ క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఆమె ఆకాంక్షించారు. నవంబర్ మొదటి వారంలో సి.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు.సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21 న హైదరాబాద్ లో సెర్ మనీ ఉంటుందని ఆమె తెలిపారు.మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని ఆమె చెప్పారు. ముఖ్యంగా క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగా పరిష్కరించుకుంటారన్నారు.జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం,క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు.తన చిన్న వయసులో అందరూ చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని అనేవారని,ఆటలాడితే రావనే అపోహ ఉండేదని, కానీ ఇప్పుడు చదువుకుంటేనే కాదు.. ఆటలాడితే( క్రీడా కోటలో) కూడా ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడి ని ఈ సందర్భంగా ఎస్పీ ఉదాహరించారు.సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు,జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# ఆదిభట్ల ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

-రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 ( ప్రజాజ్యోతి ):

ఆదిభట్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 13వ వార్డు, 14వ వార్డు లల్లో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ఆదిభట్ల ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మొదటి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, మర్రి అర్చన రామ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, బాలరాజ్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, డిఈ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పత్తికి గిట్టుబాటు ధర క్వింటాలుకు పదివేలు ఇవ్వాలి



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 19:

పత్తికి గిట్టుబాటు ధర క్వింటాలుకు పది వేలు ఇవ్వాలని డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు.శనివారం తాడూరు మండలం నెల్లికుదురు,మేడిపూరు, అంతారం గ్రామాలలో పర్యటించి పొలాల దగ్గర రైతు కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భముగా కొమ్ము భరత్ మాట్లాడుతూ క్వింటాలకు 5000 మాత్రమే మధ్య దళారులు ఇస్తున్నారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా సరైన ధర అక్కడ కూడా లేదన్నారు.అకాల వర్షాల వల్ల పత్తి రంగు మారి అనేక రకాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెట్టుబడికి సమానంగా వచ్చిన సరే అనే భావనతో రైతులు ఉన్నా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని,దీనివల్ల రైతాంగం దిగాలుగా ఉందన్నారు.ప్రభుత్వం క్వింటాలకు పదివేలు చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆరుగాలం కష్టపడి రైతులు పెట్టుబడుల కోసం విత్తనాల కోసం, ఎరువుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడంతో వారు తమ ఇష్టానుసారంగా క్వింటాల్కు 5 వేలకు మించి ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వం ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 19:**

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన అలవేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సామూహికంగా సత్యనారాయణ స్వామి శాస్త్రరుక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తే సూక్ష్మమార్గంలో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయనఅన్నారు.వ్రతాల అనంతరం భక్తులకు స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొరవి జయంత్,శుక్ల,చక్రపాణి,ఆలయ సిబ్బంది శివకుమార్,బాబయ్య వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అరుదైన పురస్కారం

**–మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి సేవా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా తమిళనాడు రాష్ట్రం, పాండిచ్చేరిలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకోవడంతో శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయ రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా మందంజలో నిలిచే వాకిటి శ్రీహరి ఇప్పటికే ఎన్నోసార్లు తన సేవా తత్పరతతో ముందంజలో నిలిచారని అన్నారు. నియోజకవర్గ ప్రజలే కాకుండా రహదారులపై ఎవరికి ఎలాంటి చిన్న ఆపద కలిగినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించి వారికి చేయూత కల్పించే దిశగా చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతం అని కొనియాడారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రక్తదానం చేయడంలో గాని, చనిపోయిన వారి కుటుంబ సభ్యులను ఆదుకోవడం గాని,ఆసుపత్రిలో ఉన్న వారికి భరోసా కల్పించడంలో గానీ అన్ని విధాలుగా ముందంజలో ఉన్నారని.. ఇలాంటి వారికి గౌరవ డాక్టరేట్ చాలా చిన్నదని.. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు వాకిటి శ్రీహరి గారికి దక్కాలని మనసారా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, గొల్లపల్లి నారాయణ , చెన్నయ్య సాగర్ ,ఏ. రవికుమార్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కున్సీ నాగేందర్ , కావలి తాయప్ప ,వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, కావలి ఆంజనేయులు, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్, ఉస్మాముద్దీన్, పెద్దింటి మల్లేష్ ,బహదూర్, మెకానిక్ రాము ,దండు వెంకట్ రెడ్డి , బోయ నరసింహ ,మంజూరు ఇలాహి,అఫ్రోజ్, పీర్ పాషా, రత్న కుమార్ ,బండారి శేఖర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్








**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి అక్టోబర్ 19:**

నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత అధికారులను వివరణ కోరారు. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మద్దూర్, కోస్గి మండలాలలోనే అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండడంపై ఆమె ఆ మండలాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను సున్నితంగా హెచ్చరిస్తూ త్వరితగతిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ కు యాప్ లో ఉత్పన్నమవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ దశలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మక్తల్ తహాసిల్దార్ సతీష్ కుమార్, మరికల్ ఎంపీడీవో పావని, మద్దూర్ , కోస్గి, నారాయణపేట, ధన్వాడ, మరికల్, నర్వ, ఊట్కూరు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల ఆర్.ఐ.లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో గల ధామ దీప్ బుద్ధ విహార్ గుడిలో పూజా మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న

**–టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ రామారంలో గల.అంబేద్కర్ నగర్లో గల ధామ దీప్ బుద్ధ విహార్ గుడిలో పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న.... టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో పున్నా రెడ్డి గారు మాట్లాడుతూ నాలుగు ఐదు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించటం అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగస్వామిగా చేసినందుకు ప్రతి ఒక్కలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది . ఈ ఆచారాన్ని 40 సంవత్సరాల నుంచి కొనసాగిస్తున్నారు. మునుముందు కూడా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది .



ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సంతోష్ బాన్సువాడే , వైస్ ప్రెసిడెంట్ దండే రాజు , కమిటీ సభ్యులు అనిల్ , రమేష్, సునీల్ , గణేష్ , రాము సంతోష్ , సంజయ్ శివ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతి ప్రధాని మోడీతో సాధ్యం

**– బీజేపీ మండలాధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

భారత దేశ ప్రగతి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడ్డెడ్ల శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, శివ, ఇంద్రసేనారెడ్డి, అగ్రపల్లి అశోక్, జయసింహారెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, గణేష్, చాకలి శ్రీనివాస్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, టింకు, సారా శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి భారీ విరాళం

**- 3 లక్షల 16వేలు విరాళం అందజేసిన వెంకట సాయి డెవలపర్స్**

**- గుడి నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయం**

**- పామేన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని పామెన గ్రామ మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళంగా వెంకట సాయి డెవలపర్స్ రూ. 3 లక్షల16వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని దాతలు పేర్కొన్నారు. వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు



తుమ్మలపల్లి బుచ్చప్ప, వరుణ్ రెడ్డి, వినోద్ కుమార్ కొండన బాబు, కొయ్యడ రాములు కొమురయ్య, గురుత్తం రవికుమార్, అంజయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# హన్మంతన్న చొరవతో గ్రావియర్డ్( శ్మశాన వాటిక) నూతన బోర్ వెల్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్లో ముస్లిం మైనారిటీలు గత నెల నీటి సమస్యని ఉందాని లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే కమీషనర్ మాట్లాడి మినిస్టర్ ఇంచార్జి కోట ప్రత్యేక నిధులతో బోరు వేయించినారు. అనంతరం మైనారిటీ సోదరులు నియోకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ .లాయక్ , మైనారిటీ నాయకులు గౌస్ పాషా, జలీల్ ఖాన్ , సయ్యద్ షఫీ , అజీమ్, సమీర్ ఖాన్, గఫ్ఫార్ , తౌఫిక్ ఖాద్రి , అజయ్, శ్రీనివాస్



మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమ్మేటివ్ పరీక్షలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలి



**-ప్రధానోపాధ్యాయులు రవీందర్**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

సమ్మేటివ్ పరీక్షలు గైర్హాజరు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని ప్రధానోపాధ్యాయులు వి. రవీందర్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ సోమవారం నుండి సమ్మేటివ్ పరీక్షలు జరగనున్నందున విద్యార్థులను ప్రతిరోజు పరీక్షలకు హాజరయ్యేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఆపార్ కార్డు అనుసంధానం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గీసిన చిత్రలేఖనం ను ప్రదర్శించడం జరిగింది.అనంతరం పాఠశాలకు బదిలీల్లో వచ్చిన ఉపాధ్యాయులు రాకేష్ కుమార్, పావని గార్లను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శివమ్మ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ఘనంగా సన్మానించి,విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్,జగదీష్,పావని,నరసింహ విద్యార్థుల తల్లిదండ్రులు మౌలాలి,చిన్న నర్సింలు,కృష్ణ, రేనమ్మ, లక్ష్మి,మంజుల,రవి ,నర్సింలు,రోజా తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పదముగా గర్భిణీ స్త్రీ మృతి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్19:**



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో గర్భిణీ స్త్రీ మృతి చెందిన సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్ లాల్ తెలిపారు.గ్రామానికి చెందిన బొనపాటి స్వాతి(23) ఏడు నెలల గర్భవతి.ఆమె మృతి చెందిన సంఘటన పై అనుమానం ఉన్నట్లు మృతురాలి తండ్రి కావాలి రాములు పిర్యాదు చేయాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు,ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రాంలాల్ తెలిపారు.

# నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి )**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-కాసర్ల యాదగిరి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**



తొగుట అక్టోబర్ 19( ప్రజా జ్యోతి)

నవంబర్ 3న జరగబోయే ధర్మ సమాజ్ పార్టీ మొదటి సమ్మేళనం కరపత్రాలను ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి ఆవిష్కరించారు తొగుట మండల కేంద్రంలో పార్టీ మండల నాయకులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేశారు అణగారిన పెదలైన %దీఏ,ాజ,ాా% మైనారిటీ లకోసం ఏర్పడిన పార్టీ DSP పార్టీ ఈ మహా సమ్మేళనం కార్యక్రమనికి పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయాలనీ అన్నారు రాష్ట్రంలో, దేశంలో చూసుకుంటే అణగారిన వర్గాలైన BC,SC,ST మైనారిటీ ప్రజల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి ప్రజా సేవ చేయవలసిన రాజకీయ నాయకులు తమ సేవలకే పరిమితమై ఉంటారు దేశంలో రాజకీయాలు, ప్రభుత్వాలు కొన్ని వర్గాలకోసమే పనిచేస్తున్నాయి ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయింది ప్రజలకు స్వేచ్ఛ రావాలంటే ప్రజలందరూ రాజకీయాల పట్ల ఎప్పటికప్పుడు అవగాహనా కలిగి ఉండాలి అది కేవలం ధర్మ సమాజ్ పార్టీ తోనే సాధ్యమని ప్రజలందరూ ధర్మ సమాజ్ పార్టీ విధి విధానాలను అర్థం చేసుకొని పార్టీని బలోపేతం చేయాలనీ గడప గడపకు మహనీయుల ఆలోచన తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజకుమార్,రాజు,నవీన్,ప్రవీణ్ పాల్గొన్నా

## కాసిరకం విత్తనాలు పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**-వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య**



రాయపోల్, అక్టోబర్ 19 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నాసిరకం విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు రైతులకు విక్రయిస్తే ఫర్టిలైజర్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య హెచ్చరించారు. శనివారం వ్యవసాయ శాఖ ఏ డి ఏ మల్లయ్య దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. షాపులో రికార్డులను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేస్తున్న ప్రతి దానికి ఖచ్చితంగా రశీదులు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రైతులు కూడా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తే సంబంధింత షాపు యాజమని వద్ద రశీదులు పొందాలని పేర్కొన్నారు. షాపు యాజమానులు రైతులకు విధిగా బిల్లు, రశీధులు ఖచ్చితంగా ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు. రైతులు కూడా ఎరువులు, విత్తనాలతో పాటు పురుగు మందులు కొనుగోలు చేసే సమయంలో డీలర్ల వద్ద నుంచి రశీదులు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమయ్యేలా కృషిచేయాలి




**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి )

జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని డిసెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు రాజీ కుదిరి పరిష్కార మయ్యేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన, సెషన్స్ జడ్జి డి రాజేష్ బాబు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ కోర్టు కాంప్లెక్స్‌లో డిసెంబర్ లో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై నిర్వహించిన కోఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 13762 కేసులు పెండింగ్లో ఉన్నాయని, అందులో భూ తగాదాలకు సంబంధించి 6236 కేసులు పెండింగ్లో ఉండగా, క్రిమినల్ కేసులకు సంబంధించి 7526 కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చు కుని ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని కేసులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసులకు, వివిధ శాఖల అధికారులకు సూచించారు. గత సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 20,071 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా డిసెంబర్లో నిర్వహించే లోక్ అదాలత్ కు అధిక సంఖ్యలో కక్ష దారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. కోర్టుల నుండి సమన్లు అందుకున్న వ్యక్తులను కోర్టులో హాజరుపరిచే బాధ్యత పోలీసులపైనే ఉంటుందని తెలిపారు. కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ... పోలీసులు, న్యాయవాదులు అన్ని శాఖల అధికారులు లోక్ అదాలత్‌కు సహకరించాలన్నారు. ప్రతి ఒక్క సామాన్య వ్యక్తికి న్యాయం అందేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు ఎస్పి రామేశ్వర్, ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, న్యాయవాదులు, సీఐలు,ఎస్ఐలు, పీపీలు, పోలీసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి



**-సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.**



రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి

విద్యార్థులలో దాగివున్న విద్యను వెలికి తీసి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను వినూత్న కార్యక్రమాల ద్వారా సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ బి.భాగ్యలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ బాసిత్ మాట్లాడుతూ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బాలుర మరుగుదొడ్లు, ఇతర భౌతిక వసతుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పాఠశాలలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపిస్తోందని, డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయులల నియామకంలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న జిల్లా విద్యాధికారికి అలాగే సమావేశానికి హాజరైన 40 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ శివారు మాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఘనపురం (సుతారి) బాలస్వామి భార్య కమల (50) మృతి చెందారు. శుక్రవారం గుండెపోటుకు గురి కావడంతో హైదరాబాద్ లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాల్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సూటిపల్లి బుచ్చి రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్ గౌడ్, పల్లె కనకయ్య, వల్లకొండ శ్రీనివాస్, చేర్యాల పరిరక్షణ సమితి కన్వీనర్ పందిల్ల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజు, శెట్టె కొమురయ్య, తదితరులు ఉన్నారు.

# జీవో 29 తో అన్ని వర్గాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం

-కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 29 తెచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచింది

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ జీవో29 వల్ల ఎస్ సి, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలు లో రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరిగితే, ఇక్కడ రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాడు అని అన్నారు.మాజీ సిఎం కేసీఆర్ హయంలో జి ఓ 55 అమలు చేశామన్నారు.నిరుద్యోగుల గొంతుక అవుతానన్న కోదండరాం ఎందుకు మౌనంగా ఉంటున్నారో? అర్థం కావడం లేదన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో అనేక హామీలు ఇచ్చారు.. ఒక్కటైనా అమలు చేశారా ? అని విమర్శించారు.కాంగ్రెస్ లో ఉన్న దళిత, బలహీన, మైనార్టీ వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సిఎం రేవంత్ రెడ్డిని నిలదీయాలి.అన్నారు కోదండరాం, రియజ్, ఆకునూరి మురళీ, నవీన్ లాంటి వాళ్ళు ఉద్యోగాలు వచ్చాయన్నారు .కానీ విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. అశోక్ నగర్ లో గ్రూప్ 1అభ్యర్థులపై లాఠీచార్జిని టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్స్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు



# సీసీఐ పత్తికొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

-పత్తి రైతులకు మద్దతు ధర కేటాయించాలి.

-దళారులనుండి పత్తిరైతులను కాపాడాలి.

-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.

రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి

పత్తికొనుగోలు ప్రక్రియను సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తే పత్తి రైతులు పడ్డ కష్టానికి ఎంతోకొంత ప్రతిఫలం దక్కుతుందని శనివారం గజ్వేల్ ఉన్న జిన్నింగ్ మిల్లుకు వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ తెల్ల బంగారంగా చెప్పుకునే పత్తి ,రైతుల బతుకులను మార్చుతదేమో అనుకుంటే అదిలోనే నిరాశచెందే విధంగా మద్దతు ధరకంటే తక్కువ ధర పలుకుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కువగా పత్తిమిదనే ఆదారపడి జివనం కొనసాగిస్తున్న రైతులకు పత్తిసాగు ప్రారంభంలో అనావృష్టి తో మెక్కులు సరిగ్గా మెలకెత్తక ఇబ్బందులు పడి రెండు,మూడు సార్లు విత్తనాలు నాటి సాగుచేసిన రైతులు మెలకెత్తి పెద్దచేసిన రైతులకు అతివృష్టి వలన సాగానికి పైన సాగు నష్టపోయిన పరిస్థితుందన్నారు. అన్ని కష్టాలను అదిగమించి పండించిన రైతులకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు మెదలు కాకపోవడం వలన దళారులను అశ్రయించి 1000 నుంచి 1200 రూపాయలు ప్రతి క్వింటాల్ కు నష్టపోతున్న పరిస్థితుందన్నారు. గతేడాది పత్తి మద్దతు ధర 6,620 నుంచి 7,020 రూపాయలు ఉండగా ఈసారి 7,121 నుంచి 7,521 రూపాయలకు పెంచారు.క్వింటాల్ కు 500 రూపాయలు పెంచారు కాని ఇప్పటికి సీసీఐ కేంద్రాలు లేకపోవడం వలన దళారులను నమ్మి 6000 నుంచి 6500 రూపాయలకె అమ్ముతూ క్వింటాల్ కు వెయ్యి నుండి పన్నెండు వందల వరకు నష్టపోతూ రైతులు దోపిడి కి గురవుతున్నరన్నారు. ప్రభుత్వం స్పందించి సీసీఐ కొనుగొలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేసి రైతులను అదుకొవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు చంద్రం,రైతు స్వామి ఉన్నారు.



# రోగాల బారిన పడుతున్న మేకలు గొర్రెలు



-కనిపించని పశువైద్య అధికారులు

- పట్టించుకోని ప్రభుత్వం

తాండూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు అందరూ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానాలలో అటెండర్లే దిక్కయ్యారు. మల్కాపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారి నిజానందు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం కూడ ఖాళీగా ఏర్పడింది. అదేవిధంగా చెంగోల్ గ్రామంలోని పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారి వికారాబాద్ కు డిప్యూటేషన్ పై వెల్లడంతో ఆస్థానం కూడా ఖాళీగానే ఉంది. మండలంలో సుమారు 24 వేల వరకు మేకలు గొర్రెలు ఉన్నాయని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రతినిధులు చెప్తున్నారు. ప్రస్తుతం మేకలకు గొర్రెలకు గాలికుంటు వ్యాధి సోకడంతో అనారోగ్యం బారినపడి మృత్యువాత పడుతున్నాయని గుర్తు చేస్తున్నారు. పశువైద్యాధికారులు లేకపోవడంతో మృత్యువాత పడిన మేకలు గొర్రెలను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి పశువైద్యాధికారులను నియమించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మేకల గొర్రెల పెంపకం దారుల సంఘం డైరెక్టర్ పల్లె వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మూఢనమ్మకాలను పారద్రోలాలి

-పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి



చేర్యాల ప్రజాజ్యోతి :

మూఢనమ్మకాలను పారద్రోలి, పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అయోధ్య తెలిపారు. శనివారం ప్రాథమిక పాఠశాల ఆకునూరు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల (పీటీఎం) ప్రధానోపాధ్యాయులు ఎం. అయోధ్య అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు హాజరు, ప్రగతిని గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూఢనమ్మకాలను పారద్రోలి పిల్లలలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచడం ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు నరేష్ సైన్స్ ప్రయోగాల ద్వారా తల్లిదండ్రులు, పిల్లలకు కళ్లకు కట్టినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ మెంబర్ అంది అశోక్, ఉపాధ్యాయులు రాధాబాయి, శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజయ్య, సమ్మయ్య, సరోజినీ దేవి, నరేష్, భవాని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన

-ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్



రాయపోల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి.

విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన రాంసాగర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్. సోమవారం నుండి నిర్వహించే పరీక్షల గురించి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై చర్చ. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఏ ఉద్యోగం సాధించాలన్న విద్యా విధానంలో విద్య అర్హత ముఖ్యమని, చిన్ననాటి నుండి తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నోట్ పుస్తకాలను 2,000/- రూపాయలతో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేసినందుకు గాను తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు నూతనంగా పాఠశాలకు వచ్చిన ప్రవీణ్ కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అశ్విని, ప్రభాకర్, స్వామి, రామస్వామి, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, స్వరూప, లక్ష్మి, గీత, శ్యామల, రేణుక, సరోజ, నర్సవ్వ, స్వామి, కృష్ణ, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పట్టివేత



కోహెడ అక్టోబర్.19 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు %ు% కోహెడ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని, తంగళపల్లి శివారులో.. అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కోహెడ పోలీసులు రైడ్ చేసి, మూడు ట్రాక్టర్లు అదుపులోకి తీసుకున్నారు. తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన 1). చుక్క రాకేష్, 2). దురిశెట్టి రాజు, 3). యాట్ల శంకర్ లపై కేస్ నమోదు చేసి, పరిశోధన ప్రారంభించినట్లు కోహెడ పోలీసులు తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా

**-నేడు పరిగిలో పథ సంచాలన్ కార్యక్రమం**

పరిగి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పరిగిలో నేడు పథ సంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా పరిగి పట్టణంలో స్వయం సేవకుల పథ సంచలన్ (రూట్ మార్చ్) సార్వజనికోత్సవం (పబ్లిక్ మీటింగ్) మినీ స్టేడియంలో మధ్యాహ్నం 3:00 గం.లకు జరుగును. ఈ కార్యక్రమానికి స్వయంసేవక బంధువులు పూర్ణ ఘనవేశ్తో పాల్గొనడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో నగరవాసులు అలాగే వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఖండ సంఘచాలక్ కే. బ్రహ్మయ్య కోరారు..

# అగ్గనూర్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది



యాలాల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి

అగ్గనూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొగ్గులప్ప మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచి క్రమశిక్షణ తో పెంచాలని పిల్లలో దాగిన నైపుణ్యాలు ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు హాజరైన విద్యార్థులకు, ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురహరి, కవిత, అమరావతి, సంజీవ్, శ్రీలత, గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

సిద్దిపేట(నంగునూరు)ప్రజాజ్యోతి:

నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పాం కర్మాగార ఆవరణలో శనివారం నియోజకవర్గ స్థాయి ఆయిల్ పాం రైతుల అవగాహన సదస్సు జిల్లా ఉద్యానవన శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.సదస్సు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన జరిగింది. ముందుగా రైతులకు శాస్త్రవేత్తలు సుబ్బారావు, రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి దశ నుండి ఎరువుల వాడకం, చీడపీడల నుండి నివారణ, నీటి శాతం, దున్నే విధానం లాంటి ఇతరత్ర విషయాల గూర్చి క్లుప్తంగా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పాం సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. నర్మేట గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఆయిల్ ఫాం కర్మాగారం వేగంగా నిర్మాణాన్ని చేపడుతున్నామని అన్నారు. కర్మాగారంలో క్రూడ్ ఫామ్ ఆయిల్, కర్నల్ పామ్ ఆయిల్ ప్లాంట్ లలో ఆయిల్ తయారవుతుందని ఈ కర్మాగారానికి రంగనాయక సాగర్ నుంచి నీటిని నిలువ చేసుకోవడానికి ఒక పాండు నిర్మించామని ఇందులో ఎలాంటి వేస్ట్ పదార్థయ్య ఉండదు క్లీన్ ప్లాంట్ గా, క్వాలిటీతో కూడిన ఆయిల్ ను ఈ కర్మాగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు ఆయా రైతుల ఆయిల్ ఫామ్ క్షేత్రాల దగ్గరికి వెళ్తూ రైతు వేదికల వారిగా సమావేశాలు నిర్వహించి రైతులకు ఉన్న సమస్యలను నివృత్తి చేయాల్సిందిగా ఆదేశించారు.అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులకు సైతం ఆయిల్ ఫామ్ వివిధ దశల గురించి అన్ని విధాల ట్రైనింగ్ ఇచ్చి జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో ఏ ఏ సంవత్సరంలో ఎలా ఎదుర్కోవాలో ఇలాంటి విషయాలతో కూడిన పాంప్లెట్లను తయారుచేస్తామని రైతులకు ఎలాంటి సమస్య రాకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవిధంగా చూస్తామని తెలిపారు.అంతర పంటలకు సంబంధించి మునగ, కూరగాయలు, పండ్లు పండించడానికి కావలసిన సబ్సిడీలను, ఈజీఎస్ లో, డ్రిప్పు కమ్యూనిటీ వారిగా పూర్తిగా అవగాహన కల్పించేందుకు రైతు వేదికల వారిగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న రైతులకు నమ్మకం కలగడానికి ఇదివరకే దిగుబడితో లాభార్జన పొందుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను విజిట్ చేయాలని తెలిపారు. దేశంలో దాదాపు 80 వేల కోట్ల ఆయిల్ దిగమతి చేసుకుంటున్నామని ఆయిల్ ఫామ్ సాగు పెద్ద ఎత్తున చేపడితే దిగుమతి తగ్గుతదని అలాగే ప్రస్తుతం టన్ను గేలకీ 17043 రుపాయల దర ఉందని తెలిపారు.ఈ జిఎస్ లో మెయింటైన్ అమౌంట్ ఇతర సబ్సిడీ అమౌంట్ అన్నిటిని వివరాలు తిసుకుని తప్పనిసరి గా అందరికి చేరేలా చర్యలు తీసుకుంటానని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక, శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఆయిల్ ఫామ్ సాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ పదవిలో ఉండి రాజకీయం చేయడం సిగ్గుచేటు

**- కెటిఆర్ మీద స్పీకర్ తప్పుడు వ్యాఖ్యలని ఖండిస్తున్నాం**

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):

గత ప్రభుత్వంలో కెటిఆర్ నేవీ రాడార్ కోసం కోట్లలో తీసుకున్నాడని తప్పుడు ప్రచారం చెయ్యటం స్పీకర్ కు తగదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. స్పీకర్ పదవిలో ఉండి కూడా ఇలాంటి తప్పుడు రాజకీయం చెయ్యటం సిగ్గు చేటు అన్నారు. ఇచ్చిన హామీలని నెరవేర్చలేక వాటిని తప్పించుకునేందుకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మీద పార్టీ నాయకుల మీద బురద చల్లడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. 12లక్షల వరకు చెట్లు నరికివేసి పచ్చని అడవిని నాశనం చేస్తున్నారని సమాజ హితం కోసం ప్రజల పక్షాన కెటిఆర్ పోరాటం చేస్తున్నందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక స్పీకర్ ద్వారా ఇలాంటి తప్పుడు ఆరోపణలకు తెర లేపడం దారుణం అన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న స్పీకర్ తన వ్యాఖ్యలను వెంటను ఉపసంహరించుకోవాలని హితవు పలికారు.

# ఈనెల 21న డైట్ సెట్ ధృవపత్రాల పరిశీలన

**- డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామాచారి**



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):

డిఈఈసెట్ 2024 నకు సంబంధించి అక్టోబర్ 21న ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను చేపడుతున్నట్లు డైట్ ప్రిన్సిపల్ రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఈ సెట్ - 2024 ఒరిజినల్ ధ్రువపత్రముల పరిశీలనకు మరోసారి అవకాశ%శీ% కల్పించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిఈఈసెట్ 2024లో అర్హత మార్కులు సాధించిన అభ్యర్థులు డిఇఐ ఇడి రెండు సంవత్సరముల కోర్సులో అడ్మిషన్ పొందుటకు ఈ నెల 21న డైట్ కాలేజీ వికారాబాద్ యందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయబడునని ప్రిన్సిపాల్ తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఈ నెల 23 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. డీఈఈ సెట్ హాల్ టికెట్, అప్లికేషన్, ర్యాంక్ కార్డు తో పాటు పదవ తరగతి, ఇంటర్ మెమోలు, 1వ తరగతి నుండి ఇంటర్ వరకు బోనాఫైడ్, ట్రాన్స్ఫర్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు బేష్






-హై కోర్ట్ జడ్జిగా జస్టిస్ విజయసేనా రెడ్డి కితాబు

-ప్రజల గుమ్మం వద్దకు న్యాయసేవను తీసుకెళ్లాలి

-పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు

-కొత్త చట్టాలు తీసుకురావడం ప్రజలకు చాలా మంచిది.

-అత్యున్నత న్యాయ సేవలు అందించడంలో మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌరీ లక్మి శారద, పనితీరు అందరికీ ఆదర్శం

-జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చింది హైకోర్టు జడ్జి శ్రీ గౌ: జస్టిస్ విజయ్ సేనా రెడ్డి

-మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం నూతన కోర్టు కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో

-హైకోర్టు జడ్జి గౌ: జస్టిస్ విజయ సేనా రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లాలో అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్టును ప్రారంభోత్సవానికి,మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌరీ లక్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయ సేనా రెడ్డి అర్చకులు వేదమంత్రాలతో వరి వట్టం కట్టి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదించారు. కోర్ట్ కాంప్లెక్స్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. కోర్టు కాంప్లెక్స్ లో అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి. పాల్గొన్నారు. అనంతరం రీటా లాల్ చంద్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ లో హైకోర్టు న్యాయమూర్తి విజయసేనా రెడ్డి ఆధ్వర్యంలో రీ టా లాల్ చంద్ న్యాయమూర్తిగా కోర్టు నిర్వహించారు. తదుపరి మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌరీ లక్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని హైకోర్టు జడ్జి విజయసేనా రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఈ ప్రాంత వాసులకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంత వాసులకు శుభదినమైన రోజు అని అన్నారు జీవితంలో పైకి రావాలంటే కష్టలు కార్పన్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని హితవు పలికారు మెదక్ జిల్లా శంకరంపేట మండలం మా నాయనమ్మ తాతయ్య, ఈ ప్రాంత వాసులుగా నేను ఈ ప్రాంత వాసినే మెదక్ జిల్లా అనుబంధం చాలా గొప్పదని గర్వంగా చెప్పారు. నూతన సివిల్ కోర్టును ప్రారంభించుకోవడం వల్ల రేగోడు, శంకరంపేట్, అల్లాదుర్ ఈ ప్రాంత వాసులకు, పేద ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని అన్నారు. కొత్త చట్టాలు రావడం ప్రజలకు చాలా మంచిదని వివరించారు. సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారం మెయింటెనెన్స్, కేసులు త్వరగా పరిష్కారం చేయాలని. చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమలో పరిష్కరించాలన్నారు. ఈరోజు చాలా సంతోషం కరమైన రోజు నా



జీవితంలో మరిచిపోను రోజుగా గుర్తుంటుంది అన్నారు మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని చట్టాలు పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సివిల్ కేసులు పరిష్కరించే విషయంలో లాయర్లు నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాస్వామ్యం ఉన్న రోజులు వివాదాలు ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయని తద్వారా కేసులు నమోదు అయినప్పుడు లాయర్లు ఉంటారు పరిష్కారానికి కోర్టులు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ విజయపథంలో ముందుకు పోతుందని తెలిపారు. అనంతరం మెదక్, నర్సాపూర్, జోగిపేట సంగారెడ్డి నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోలు శాలువాలతో హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్ మేళా

**- ఐటిఐ ప్రిన్సిపాల్ ఆర్ నరేంద్రబాబు**

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్19( ప్రజా జ్యోతి):



వికారాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐ.టి.ఐ లో అక్టోబర్ 21 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ(జాబ్ మేళా) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నందు లోకేష్ ఇండస్ట్రీస్ , తోషిబా, లక్ష్మీ హుండాయ్, ,వెల్పున్ ఇండస్ట్రీస్, కార్తికేయ ఇండస్ట్రీస్, పెన్నార్ ఇండస్ట్రీస్,జాన్సన్ లిఫ్ట్, తదితర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, డిప్లమా ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళా కు వచ్చేవారు పదవ తరగతి తోపాటు ఐటిఐ మార్క్స్ మెమో, కుల ధృవీకరణ సర్టిఫికెట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488 ను సంప్రదించాలని సూచించారు.

# గడిసింగాపూర్ అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారం



పరిగి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడిసింగాపూర్ అటవీ ప్రాంతంలో శనివారం చిరుతపులి సంచారం కలకలం రేపింది. అడవిలో సీతాఫలాలు తెంపేందుకు వెళ్లి చిరుతను చూసినట్లు జీడిగడ్డ తాండాకు చెందిన మహిళలు తెలిపారు. చిరుత ను చూసి భయంతో పారిపోయి వచ్చామని తెలిపారు. మహిళలు చెప్పిన సమాచారం ఆధారంగా తండా వాసులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అడవిలోని చెరువు ప్రాంతాల్లో చిరుత పాదముద్రం ఆనవాలు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు పెట్టి చిరుత సంచారాన్ని గుర్తిస్తామని, ఎవరు భయపడవద్దని తండా వాసులకు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి): శంకరంపేట్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ఇచ్చిన మాటను తప్పినందుకు శనివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ముఖ్యమంత్రి దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం రైతు బందును ఇస్తామని చెప్పి మేము అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తారీఖున 7500 రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి ఈరోజు ఈ వర్షాకాలం రైతు బంధు మొత్తానికే రైతుబంధు ఇవ్వట్లేదు అని చావు కబురు సల్లగా చెప్పినట్లు మంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులుసురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్,మండల కో ఆప్షన్ యాదుల, మాజీ ఎంపిటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాణిక్ రెడ్డి,అంజయ్య pacs వైస్ చైర్మన్,సుభాష్,దత్తు ఎంపిటిసి,జంగం రాఘవులు టౌన్ ప్రెసిడెంట్,పులి సాయిలు పార్టీ అధ్యక్షులుసారా అశోక్,ఆగమయ్యా కోల్లపల్లి,వీరయ్య వార్డ్ నెంబర్ వడ్డే నాగయ్య,రాములు వార్డు సభ్యులు,ర్యాఖల శ్రీనివాస్, మంగలి రాములు,లక్ష్మయ్య,లోక కిషన్,సాయిలు,సంగ్రామ్ నాయకుడు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వనదుర్గా క్షేత్రంలో న్యాయమూర్తి



పాపన్నపేట,అక్టోబర్ 19(ప్రజాజ్యోతి): పుడమి సాక్షిగా ప్రకృతి ఒడిలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బొల్లంపల్లి విజయ్ సేన్ రెడ్డి వనదుర్గా క్షేత్రంలో దుర్గమ్మను దర్శించుకున్నారు.అర్చకులు,ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఘనంగా శాలువాతో సత్కరించి,వనదుర్గమ్మ జ్ఞాపిక ను అందజేశారు.అంతకు ముందు న్యాయమూర్తి హరిత హోటల్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద,జిల్లా ఎస్ పి.ఉదయ్ కుమార్,అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీఓ రమాదేవి,ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రుల పాత్ర కీలకం

-మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్



పాపన్నపేట,అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి): విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని మెదక్ జిల్లా విద్యాధికారి డా.రాధాకిషన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పొడిచన్ పల్లి,కుర్తివాడ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి విచ్చేసి అయన మాట్లాడారు. విద్యార్థులకు ఇంట్లో ప్రశాంతమైన వాతావరణాన్ని,ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఉంటుందని అరోజు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటినుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి ప్రారంభించారు.ఈసందర్భంగా కుర్తివాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీనివాసరావు,ఉపాధ్యాయులువెంకట్రామిరెడ్డి,బాల్ రాజు,లోక్యా,శ్రీనివాస్,కిషన్,భద్రయ్య,భవానిప్రసాద్,డాక్టర్దేవయ్య తదితరులు ఉన్నారు.

# వైద్య సేవలు తీసుకురావడం శుభ పరిణామం







-నూతన పి .హెచ్. సి ప్రారంభించిన హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి

-కోర్టు పరిసరాలు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని సంతృప్తి చెందిన హైకోర్టు జడ్జి

-బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం,సన్మాన కార్యక్రమం

-మెదక్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన

-హై కోర్ట్ జడ్జి విజయ సేనా రెడ్డి

-మెదక్ పట్టణంలో పర్యటించిన హైకోర్టు జడ్జి

-విజయ సేనా రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) కోర్టు ప్రాంగణంలో అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావడం శుభ పరిణామం అని హైకోర్టు జడ్జి విజయ సేనా రెడ్డి తెలిపారు. శనివారం మెదక్ పట్టణానికి విచ్చేసిన ఆయన కోర్టు ప్రాంగణంలో పీహెచ్సీ ని ప్రారంభించారు, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పనితీరుకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం కోర్టు పరిసరాలు పరిశీలించి పరిశుభ్రతకు ప్రశాంత నిలయాలుగా దర్శనమివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొన్ని సమస్యలు హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు కోర్టు బిల్డింగ్ శాంక్షన్ చేయడం గురించి, లైబ్రరీ ఏర్పాటు, న్యాయవాదులకు క్వార్టర్స్ నిర్మాణం , కోర్టులో జడ్జీలు నియమించుట, ఐదు బ్లాక్ ల బిల్డింగ్ శాంక్షన్ , జడ్జి సంబంధించిన వివరాలను వినతిపత్రం రూపంలో అందించారు . తదుపరి చర్యలపై దృష్టి సారిస్తారని హైకోర్టు జడ్జ్ తెలిపారు. తదుపరి మెదక్ చర్చిని పరిశీలించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి వెంటమెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌరీ లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్,మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభం





-హాజరుకానున్న మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ

మెదక్ (ప్రజాజ్యోతి )

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా పీల్చికోటాలలో వైద్య కళాశాలలో నూతన ఎం.బి.బిఎస్ తరగతుల ప్రారంభించనున్న కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు, దామోదర్ రాజనర్సింహ, ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఇతర శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరుకానున్న నేపథ్యంలో శనివారం మెదక్ పీల్చికోటాలలో మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోమవారం రోజున మెడికల్ కళాశాలలో నూతన ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ సోమవారం ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఇతర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్న పక్షంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ నాయకుల తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

నంగునూరు ప్రజాజ్యోతి:

శనివారం నర్మెట గ్రామంలోని ఆయిల్ ఫామ్ కర్మగారంలో సిద్దిపేట నియోజకవర్గం ఆయిల్ ఫామ్ రైతుల అవగాహన సదస్సుకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును రాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై ప్రజలలో ఆయనకున్న అభిమానాన్ని తొలగించాలని కాంగ్రెస్ మండల నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ రాకముందు అప్పటి ప్రభుత్వంతో కొట్లాడి 300 కోట్లతోటి 18 ఎకరాలలో ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు పేరు వస్తుందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదు అన్నారు . ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ



సారయ్య, మండల పార్టీ బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన కస్టమ్స్ డిఎస్పి గంగాధర్

- అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది.
- హరిదాస్ పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్.

ధారూర్ అక్టోబర్ 19(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. శనివారం కస్టమ్స్ డిఎస్పి గంగాధర్ హరిదాస్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ హరిదాస్ పల్లి గ్రామంలోని సుమారు10 మంది యువకులకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. పాఠశాల విద్యార్థులు పిక్నిక్ హరివిల్లు రిసార్ట్ కు వచ్చి ఆడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామస్తులు అందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు



కావాలని అన్నారు. ముఖ్యంగా యువకులు గ్రామ అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. గ్రామస్తులందరూ కలిసి విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన కస్టం డీఎస్పీ గంగాధర్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద ఎంకప్ప, పత్తి కాశయ్య, అంజయ్య, విజేందర్, గౌస్ ,రవి, బాలయ్య, శ్రీనివాస్, రాజు, వీరేశం, అనిల్, అంజయ్య, శ్రీశైలం ,అనంతయ్య, విజయ్, రాములు, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు వేంటనే ప్రారంభించాలి

-రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగొద్దు

-వడ్లు కొనుగోలు కేంద్రాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేటప్రజాజ్యోతి:

సిద్దిపేట నియోజకవర్గం లో వడ్ల కొనుగోలు కేంద్రాలు వేంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు.కో ఆపరేట్ చైర్మన్ లతో జిల్లా, సివిల్ సప్లై, డి ఎస్ వో, జిల్లా మార్కెటింగ్, జిల్లా కో ఆపరేట్ అధికారులతో, నియోజకవర్గం లో మండలాల ఏ పి ఎం లతో వడ్ల కొనుగోలు కేంద్రాల పై శనివారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా కేంద్రాల పై ఆరా తీశారు. వేంటనే కొనుగోలు కేంద్రాలుప్రారంభించాలని ఏపిఎం లను ఆదేశించారు.గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా చూడాలన్నారు, ఎక్కడ కుడా రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని అన్నారు మిల్లర్స్ అలాట్ మెంట్ చేయాలని సూచించారు.విద్యుత్ సమస్యలు తలెత్త కుండా చూడాలని విద్యుత్ అధికారులతో ఫోన్ లో సూచించారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సామాజిక మాజిక హక్కుల సంఘం(సాహసం) జిల్లా నాయకుడు ప్రణయ్ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు డా"ముప్పారం ప్రకాశం ఆదేశాల మేరకు గత 3 సం"రాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను ను వెంటనే విడుదల చేయాలి కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను అన్ని విధాలుగా అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు విడుదల చేయకుంటే తిరిగి మరో విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాహసం జిల్లా నాయకులు మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు



కోహెడ అక్టోబర్.19 (ప్రజా జ్యోతి)

పేకాట ఆడుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు, కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నకిరకొమ్ముల గ్రామంలో 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, 3,500/- రూ నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పులి సంచరిస్తున్నట్లు అనుమానం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ బి విజయకుమార్



కొడంగల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :

పంట పొలాల్లో చిరుత పులి సంచరించినట్లు అనుమానంతో కోడంగల్ మండలం పోచమ్మ తాండ గ్రామ పంచాయతీకి చెందిన కాల్య నాయక్ అటవీ శాఖ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేయగా శనివారం కొత్తూరు బీట్ ఆఫీసర్ ఆనంద్ తో మండల తహసిల్దార్ విజయ్ కుమార్ పోచమ్మ తండా పంట పొలాలలో పర్యటించారు, అడుగుజాడలను వెతికి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపినట్లు బీట్ ఆఫీసర్ ఆనంద్ తెలిపారు, రెండు మూడు రోజుల తర్వాత ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్ధారణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, రాత్రి సమయాలలో రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లడం ప్రమాదకరమన్నారు, ఆయా గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## కొడంగల్ కు టూరిజం హెూటల్ మంజూరు చేసిన ప్రభుత్వం

| | | |
|---|---|---|
| | with restaurant facilities. | |
| 11 | Construction of Budget Hotel at NagireddyPalli, Bhomragpet Mandal, Kondangal Constituency in Phase -I | 10.00 |
| 12 | Creation of Tourism facilities Nelakondapalli, KhammamDistrict: Construction of Tourist Facilitation Center with a small Audio Visual theatre, Upgradation of existing site museum with original antiquities. Beautification of the site with Pathways, Landscaping, seating spaces and lighting, Directional and information signages. | 2.50 |
| 13 | Creation of Tourism facilities at Paleru lake, khammam district : landscaping and beautification of 3 land parcels , floating jetty, speed boat - 2nos', party boat at a capacity of 60 pax , eco resort cottages - 10 no's, restaurant, gazebos, restrooms, information centre/ticket counter, signages, solid waste bins. | 5.00 |

కొడంగల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :

కోడంగల్ నియోజకవర్గంలోని బోంరాస్ పేట్ మండలం నాగిరెడ్డిపల్లి లో టూరిజం అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ టూరిజం హెూటల్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేస్తూ 10 కోట్ల నిధులు విడుదల చేసింది. కోడంగల్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, నర్సింగ్, వెటర్నరీ, కోస్గిలోని ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుతో సందర్శకుల రాకపోకలు పెరగనున్నాయని భవిష్యత్తులో సాగునీటి రాకతో ఉత్పత్తులు పెరుగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో కొడంగల్ నియోజకవర్గంలో విశ్రాంతి భవనాల కొరత ఉందని, టూరిజం హెూటల్ నిర్మాణం పూర్తయితే పర్యటకులకు, వ్యాపార వర్గాలకు ఆ కొరత తీరనుంది.

## రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలను శుభ్రం చేసి నిరసనలు తెలిపిన ఏఈఓ లు



-రైతు వేదికల యాజమాన్యంపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

-రాష్ట్రంలో ఉన్న రైతు వేదికల సంఖ్య: 2,600

-ఒక్కో రైతు వేదిక నిర్మాణం కోసం రూ.25 లక్షల వరకు వెచ్చించిన ప్రభుత్వం.

-రైతు వేదికలకు అటెండర్ లను నియమించా లని ఏఈఓ ల వినతి.

-రైతు వేదిక నిర్వహణ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్.

- ఏ ఈ ఓ ల ఐక్య జేఏసీ అధ్యక్షుడు హెరాల్డ్ ఐజాక్







కొడంగల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా ఏ ఈ ఓ ఐక్య జేఏసీ అధ్యక్షుడు హెరాల్డ్ ఐజాక్ శనివారం కొడంగల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో కట్టించిన రైతు వేదికలలో సరైన యాజమాన్యం చేసే సహాయక సిబ్బంది లేక పోవడంతో అతి తక్కువ సమయంలోనే శిథిలావస్థకు చేరుకునే లాగా ఉన్నాయి అని రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు శనివారం రోజున తామే రైతు వేదికలను శుభ్రం చేస్తూ నిరసన కార్యక్రమాలను తెలియజేశారు. రాష్ట్రంలో చాలా మట్టుకు రైతు వేదికలు గ్రామాలకు దూరంగా, జనసంచారం లేని పరిధిలో నిర్మించడం జరిగింది. ఒక్కో రైతు వేదిక కు సుమారు 20 నుండి 25 లక్షల రూపాయల చొప్పున 600 కోట్ల బడ్జెట్ తో రాష్ట్ర వ్యాప్తంగా 2,600 రైతు వేదికలను నిర్మించారు. రైతులు తమ గ్రామాల్లో ఉన్న రైతు వేదికలలో కూర్చొని ఏ సీజన్లో ఏ పంటలు వేయాలి, బయట మార్కెట్లో ఏ పంటకు ఏం ధరలు ఉన్నాయి, వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త టెక్నాలజీల గురించి చర్చించుకోవడం ద్వారా అధునాతన పద్ధతులను అవలంబించి అత్యధిక పంట దిగుబడులు సాధించాలనే సదుద్దేశంతో నిర్మించిన రైతు వేదికలను దగ్గరుండి పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒకరి చొప్పున సగటున నాలుగు నుండి ఎనిమిది గ్రామాలను కలిపి రాష్ట్రంలో 2,600 ల పైచిలుకు వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేసి వీటిని వ్యవసాయ విస్తరణ అధికారులకు అప్పజెప్పారు. రైతు వేదికల మెయింటేనెన్స్ కు సంబంధించి నెలకు రూ.9,000 ల చొప్పున విడుదల చేస్తామని చెబుతున్న ప్రభుత్వము యొక్క హామీ పేపర్ల మీదనే ఉండి పోతుందని వ్యవసాయ విస్తరణ అధికారులు వాపోతున్నారు. గత నాలుగు సంవత్సరాలలో కేవలం ఐదు నెలలకు సంబంధించి మాత్రమే మెయింటినెన్స్ డబ్బులు విడుదల చేశారని, అప్పటినుండి నేటి వరకు ప్రతినెల ఐదు నుండి పదివేల రూపాయలు తమ సొంత డబ్బులు పెట్టి ప్రైవేటు అటెండర్ లను పెట్టి రైతు వేదికల యాజమాన్యం చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రైతు వేదికలలో నిరంతరం రైతులకు సభలు సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఇటీవల అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కూడా రైతు వేదికలలో సుమారుగా ఐదు లక్షల రూపాయలు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను సైతం ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, నిపుణులతో వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఈ రైతు వేదికలలో ప్రభుత్వం అటెండర్లను నియమించకపోవడం వల్ల సమావేశాలు నిర్వహించేటప్పుడు కుర్చీలు వేయడం, బ్యానర్లు కట్టడం, సభ స్థలం రెడీ చేయడం మొదలు సభలు ముగిసిన అనంతరం కుర్చీలను తిరిగి సర్దడం వంటి పనులను వ్యవసాయ విస్తరణ అధికారులు తమకు తెలిసిన రైతులను, వేరే శాఖల అటెండర్లను బ్రతిమిలాడుకొని చేపించాల్సిన దుస్థితి కనిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు వేదిక పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, సభలు సమావేశాలు, రైతు శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో వ్యవసాయ విస్తరణ అధికారులకు చేదోడు వాదోడుగా ఉంటూ సరైన యాజమాన్యం చేపట్టే దిశగా శాశ్వత లేదా తాత్కాలిక ప్రాతిపదికన ప్రతి రైతు వేదికకు ఒకరి చొప్పున అటెండర్లను నియమించాలని వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అఖిలభారత శాంతి సంఘీభావ ప్రథమ సదస్సు



- అఖిలభారత శాంతి సదస్సు నూతన కార్యవర్గం ఎన్నిక



కొడంగల్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా ప్రథమసమావేశంలో జిల్లా నూతన కమిటీ ఎన్నికలి ఈ సమావేశానికి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జాతీయ కన్వీనర్, మాజీ బీసీ కమిషన్ శుభప్రద పటేల్, హైకోర్టు అడ్వకేట్, శాంతి సంఘీభావ రాష్ట్ర చైర్మన్ కేవీల్ గారు, సమన్వయకర్త సుధాకర్, రఘుపాల్ గార్లు మాట్లాడుతూ శాంతి నెలకొల్పడంలో అన్ని పార్టీలు సంఘాలు కలిసి ముక్తకంఠంతో యుద్ధాన్ని ఆపాలని ఈ సందర్భంగా తీర్మానించడం జరిగింది. అఖిలభారత శాంతి శాంతి సంఘీభవ నూతన కమిటీ అధ్యక్షులుగా తలారి రాజశేఖర్, యాదగిరి, సుభాష్ యాదవ్ , ఉపాధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,గంటి సురేష్, ముక్తర్ షరీఫ్, సాయిలు లిప్రధాన కార్యదర్శులు విజయలక్ష్మి పండిట్, హనుమంత్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కార్యదర్శులు సంజీవరెడ్డి, అబ్దుల్లా, బి.కృష్ణ, దూస చంద్రయ, విశ్వనాథ్ రాఘవేందర్, సలహాదారులుగా బైండ్ల విజయకుమార్, MA €|˜Ódt,k కే శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా యూనిస్ ఇబ్రహీం రఘు, సంజయ్ గౌడ్,రహ్యాఫ్, పాండురంగారెడ్డి, జి శ్రీనివాస్, వెంకటరత్నం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సదస్సు నిర్వాహకులు తెలియజేశారు.

# మహిళా సమాఖ్య ప్రతినిధుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



-సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**-అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు**

**ప్రజా జ్యోతి 19 అక్టోబర్ జడ్చర్ల :-**

గ్రామాల్లో అనర్హులైన ఏ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకుండా మహిళా సమాఖ్యులు, మహిళా సంఘాల సభ్యులు చూసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల తరహాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఎక్కడా అవినీతి జరగకుండా నిఘా పెట్టాల్సిన బాధ్యత కూడా మహిళా సంఘాలదేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన జడ్చర్ల నియోజకవర్గ స్థాయి మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఐకేపీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న గ్రామ, వార్డు కమిటీల్లో మహిళా సంఘాలకు చెందిన సభ్యులను కూడా సభ్యులుగా నియమించిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో అవినీతి జరిగిందని, ఇండ్ల పంపిణీలో అవినీతికి పాల్పడి , ఎలాంటి అలాట్మెంట్లు లేకుండానే అనర్హులను కూడా తీసుకెళ్లి ఆ ఇళ్లలో పెట్టారని, ప్రస్తుతం అలాంటి వారిని ఆ ఇండ్ల నుంచి తొలగించడం కష్టమౌతోందని తెలిపారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మహిళా సంఘాలదేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తిగా అర్హులకే అందాలని ఒక్క ఇల్లు కూడా అనర్హులకు ఇవ్వడానికి వీల్లేదని అన్నారు. ఈ విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అనిరుధ్ రెడ్డి సూచించారు. తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ ను కూడా మహిళా సంఘాల వారికి ఆయన అందించారు. కాగా మహిళలు అంటే తనకు ఎంతో గౌరవం అని అందుకే వచ్చే సంక్రాంతి లేదా ఉగాదికి నియోజకవర్గంలోని మహిళలు అందరికీ తాను చీరలు ఇవ్వాలని నిర్ణయించానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఉర్కొండ మహిళా సమాఖ్య భవనం మరమ్మతులకు రూ.లక్ష తాను సొంతంగా ఇస్తానని ప్రకటించారు. మహిళా సమాఖ్యకు కొత్త భవనం కట్టుకోవడానికి 500 గజాల స్థలం కేటాయించాల్సిందిగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి కోరగా అందుకు కలెక్టర్ అంగీకారం తెలిపారు. నవాబుపేటలో ఉన్న సీతాఫలాల పల్పింగ్ యూనిట్ ను సందర్శించి అక్కడున్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జడ్చర్ల మండల మహిళా సమాఖ్య భవనం మరకమ్మత్తులకు రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అన్ని మండల మహిళా సమాఖ్యల భవనాలకు మరమ్మత్తులు చేయడంతో పాటుగా భవనాలు లేని చోట కొత్త భవనాలను నిర్మించడానికి కృషి చేస్తానని, మండలానికి కనీసం ఐదు గ్రామ సమాఖ్యలకు సొంత భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం నుంచి, అలాగే కంపెనీల సీఎస్ఆర్ పథకం నుంచి నిధులను తీసుకొస్తానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల మహిళా సమాఖ్యల పనితీరును అడిగి తెలుసుకోవడంతో పాటుగా తనకు వీలైనప్పుడల్లా మండల మహిళా సమాఖ్య సమావేశాల్లో కూడా పాల్గొంటానని చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు హాజరయ్యారు.

# పురపాలక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా నాయకుడు ఆర్. శ్రీనివాసులు**

**నాగర్ కర్నూల్(టౌన్) ప్రజా జ్యోతి-అక్టోబర్ 19:**

పురపాలక కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకుడు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కరించాలని పురపాలక కార్మికులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత సమీకృత కలెక్టరేట్ భవనం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో శనివారం నిరువధిక సమ్మె నిర్వహించారు.ఈ సమ్మెకు ఆర్. శ్రీనివాసులు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ తన ఎన్నికల హామీ మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక కార్మికులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

**-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఉమామహేశ్వర క్షేత్ర అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మాత్యులు పేర్కొన్నారు. శనివారం ఉమామహేశ్వర క్షేత్రం భోగ మహేశ్వరం వద్ద పంచలింగాల నిర్మాణం తో పాటు నూతన కళ్యాణ మండపం కొరకు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవరెడ్డి పేర్కొన్నారు. కాగా మంత్రి సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి పర్యాటక శాఖ నుండి తన వంతుగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని మాధవరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాధవరెడ్డి, కృష్ణారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు



# పరుగు పందెంలో రికార్డ్ సృష్టించిన కాట్రావత్ శ్రీను



**నాగర్ కర్నూల్ (టౌన్) ప్రజా జ్యోతి అక్టోబర్ 19:**

గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో భాగంగా మొదటి రోజు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన క్రీడాకారుడు కాట్రావత్ శ్రీను 1500 మీటర్ల పరుగు పందెంలో 3:55.7 సెకండ్లలో అత్యుత్తమ ప్రదర్శనతో సౌత్ జోన్ అథ్లెటిక్స్ మీట్ లో సరికొత్త రికార్డు సృష్టించాడని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోనపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ వాసి అయిన కాట్రావత్ శ్రీను సరికొత్త రికార్డు నెలకొల్పడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజయేందర్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి,లక్ష్మీ,బిక్షపతి,కోశాధికారి విజయకుమార్ తో పాటు సంయుక్త కార్యదర్శి పరశురామ్,అంజయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటా



**-మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**కల్వకుర్తి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటామని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తాళ్ల సురేష్ గౌడ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని బృంగి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తాళ్ల సురేష్ గౌడ్ ను పరామర్శించి అధైర్య పడొద్దు కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసానిచ్చి హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించాడు వారి వెంట టిఆర్ఎస్ నాయకులు కనుక సత్యనారాయణ, తాళ్ల వెంకటయ్య, దారమౌని గణేష్,బుచ్చిబాబు, తదితరులు ఉన్నారు.

## హై కోర్టు జడ్జిని కలిసిన మున్సిపల్ చైర్మన్



మెదక్ (ప్రజాజ్యోతి )అక్టోబర్ 19

మెదక్ జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం నాడు మెదక్ కు విచ్చేసిన హైకోర్టు జడ్జి శ్రీ విజయసేన్ రెడ్డి ని స్థానిక ఐబి లో మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.జిల్లా కేంద్రం లోని పలు అంశాలపై ప్రశ్నించిన హై కోర్టు జడ్జి పట్టణ పరిసరాల పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు.వెంట జిల్లా జడ్జి శ్రీ లక్ష్మి శారద,సీనియర్ న్యాయవాది ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులకు అండగా నిరసన తెలుపిన మంత్రి బండి సంజయ్





--పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి

పరిగి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా ఎందరిని ఆపాలని చూసినా గ్రూప్స్ అభ్యర్థులకు న్యాయం జరిగేదాకా మా పోరాటం ఆగదని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి తెలిపారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరుద్యోగులకు అండగా నిరసన తెలుపుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని పరిగి నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ మారుతీ కిరణ్ బూనేటి అన్నారు. ఇలాంటి అరెస్టులతో బీజేపీ పోరాటాలను అడ్డుకోలేరని, ఎన్ని అరెస్టులు లాఠీ ఛార్జ్ లు చేసినా బీజెపి నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆపదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు, లాఠీ ఛార్జిలు ఆపకపోతే బీజెపి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించాలి





-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

-కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- కళాశాల ప్రిన్సిపల్ పై ఎమ్మెల్యే ఆగ్రహం

కల్వకుర్తి, అక్టోబర్ 19( ప్రజా జ్యోతి ) :

విద్యార్థులకు నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాల పరిసరాలను బాత్రూములను క్లాస్ రూములను పరిశీలించారు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ అధ్యాపకులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్యాపకుల హాజరు పట్టికను ,ల్యాబ్ లను, తరగతి గదులను, వంటశాలను, విద్యార్థులు ఉంటున్న రూములను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. కళాశాలలో విద్యాప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కళాశాల ఆవరణలోని మొక్కలను ప్రతి ఒక్కరు సంరక్షించాలన్నారు నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని వారిని దేశ సమగ్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చేయాలన్నారు. ప్రిన్సిపాల్ శర్వానీ, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, అధ్యాపకులు నాయకులు తదితరులు ఉన్నారు.

## మండలం లో పర్యటించిన నేషనల్ మానిటరింగ్ కమిటీ





చిన్నంబావి:- అక్టోబర్ 19( ప్రజా జ్యోతి ) :

చిన్నంబావి మండలం బెక్కెం గ్రామం లో శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ టీం పర్యటించింది. ఈ సందర్భంగా నేషనల్ టీం సభ్యులు ప్రవీణ్ పాటిల్, మధుసూదన్ దేశ్ పాండే ఆధ్వర్యంలో గ్రామం లో జరిగిన అభివృద్ధి, నిధుల విడుదల, ఇది వరకు ఖర్చయిన నిధులు, గ్రామ పంచాయతీలలోని రికార్డు లు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు, మహిళా సంఘాల ద్వారా అందుతున్న పథకాలు, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులు, పనుల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను జాతీయ బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ నిర్వహణ సిబ్బంది పనితీరు, క్షేత్రస్థాయిలో ఉన్న ప్రత్యేక అధికారుల పని తీరు తదితర వాటి పై వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేషనల్ టీం సభ్యులు ప్రవీణ్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి మండలంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకొని అభివృద్ధిని, పథకాల పని తీరును, పంచాయతీ కార్యాలయ నిర్వహణ తదితర వాటిని పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ బృందంతో పాటు అడిషనల్ డిఆర్డిఓ నాగేంద్రం, ఏపీడి సుల్తాన్, ఎంపీడీవో రమణ రావు, ఎంపీఓ రామస్వామి, సమైక్య ఏపీఎం మద్దిలేటి, సీసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, గ్రామ మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు ఉన్నారు.

## జీఓ-29ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

-వేలాది గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయండి

-రాజకీయాల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

-బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు డా.జి.అనూహ్య రెడ్డి

ముషీరాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) :

గ్రూప్-1 అభ్యర్థుల రిజర్వేషన్లకు ఇబ్బందికరంగా ఉన్న జీఓ 29ను తక్షణం రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న వింత పోకడల కారణంగా అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సోమవారం ఓ పక్కన సుప్రీం కోర్టులో కేసు వాదనలు, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 పరీక్ష నిర్వహణ జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వానికి సూచించారు. గతంలో ఉన్న జీఓ-55ను అమలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. జీఓ-29 వలన లక్షలాది మంది విద్యార్థులు గ్రూప్-1 చదవలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం



ఇంకా మొద్దునిద్ర వీడకపోతే మరిన్ని ఉద్యమాలకు తాము పిలుపునివ్వాల్సి వస్తుందని అనూహ్య రెడ్డి హెచ్చరించారు.

# పదోన్నతి పై బదిలీ... జూనియర్ సివిల్ జడ్జ్ కె.అనిత





నర్సాపూర్(ప్రజాజ్యోతి)అక్టోబర్ 19

పదోన్నతి పై సీనియర్ సివిల్ జడ్జిగా నల్గొండ జిల్లా దేవరకొండలో బాధ్యతలు చేపట్టడానికి వెళుతున్న న్యాయమూర్తి కె.అనితను శనివారం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ముఖ ఛాయా చిత్రపట జ్ఞాపకం అందించి వీడ్కోలు తెలిపిన నర్సాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జి గా అందించిన సేవలు న్యాయవాదులకు, బాధితులకు, కక్షిదారులకు సంతృప్తిని కలిగించాయని నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీధర్ రెడ్డి,సీనియర్ న్యాయవాది ఏ అంజిరెడ్డి,ఎండి జాఫర్ అలీ పేర్కొన్నారు.నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలను 18-10-2021 నాటి నుండి 18-10-2024 వరకు నర్సాపూర్ న్యాయమూర్తిగా న్యాయవాదులకు బాధితులకు కక్షిదారులకు న్యాయస్థానం ద్వారా సేవ అందించి అనేక కోర్టు కేసులలో తీర్పులను ఇస్తూ న్యాయ వ్యవస్థకు వన్నె తీసుకొస్తున్న న్యాయమూర్తిగా నర్సాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందిస్తూ గర్వపడుతున్నామన్నారు.లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు,కళాశాల విద్యార్థులకు గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి న్యాయవిజ్ఞానాన్ని కల్పించడం జరిగింది.పేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తూ లీగల్ సర్వీస్ బెంచ్ ద్వారా పి ఎల్ సి కేసులతో అనేక సమస్యలు పరిష్కరించిన గొప్ప న్యాయమూర్తిగా న్యాయవాదులు అభివర్ణించారు.

**కోర్టు సిబ్బందికి అభినందనలు**

న్యాయమూర్తి కె.అనిత మాట్లాడుతూ నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ గా న్యాయస్థానం ద్వారా నా కర్తవ్యాన్ని సమర్థవంతంగా నెరవేర్చుటకు సంపూర్ణ సహకారాన్ని అందించిన కోర్టు సిబ్బందికి మరియు న్యాయవాదులకు అభినందనలు తెలియజేశారు.

**కార్యక్రమంలో న్యాయవాదులు**

నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ న్యాయవాది అంజిరెడ్డి,ఎండి జాఫర్ అలీ,కాజా మైనుద్దీన్,శ్రీనివాస్ గౌడ్,ప్రకాష్,శంకర్ రెడ్డి,శ్రీనివాస్,స్వరూప రాణి,ఆనంద్ కుమార్,బాలకిషన్,ప్రభు,సుధాకర్,జె.రాజు నాయక్,నాగరాజు,రాజు నాయక్,సాయిరాం,జాగ్రత్త రవి నాయక్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# యువ సంఘం కోసం దరఖాస్తు ఆహ్వానం

**-విద్యా మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యక్రమం**
**-రేపు దరఖాస్తులు స్వీకరణకు ఆఖరి తేదీ**

ఘట్కేసర్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) :

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్(ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం అయిన యువ సంగంలో పాల్గొనడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతి నిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువ సంఘం యొక్క 5వ దశ అన్నారు. ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్లు ఈ నెల 21 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి, ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్,ఎన్ వైకేఎస్ వాలంటీర్లు, ఉపాధి, స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైనవారు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్ లైన్ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలలో నమోదు చేసుకున్న వారితో సహా క్యాంపస్ వెలుపల అభ్యసించే యువత కూడా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. దాదాపు 5-7 రోజుల పాటు జరిగే ఈ పరివర్తన ప్రయాణం ద్వారా విద్యార్థులు, యువ నిపుణులు దేశం గురించి, దాని ప్రజల గురించి, తమ గురించి కూడా తెలుసుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశంగా నిలుస్తుందన్నారు. పాల్గొనే అభ్యర్థులు, భారతదేశ వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి, సాంస్కృతిక సామాజిక సారూప్యతలను, సవాళ్లను గుర్తించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వారి వృత్తిపరమైన, విద్యా రంగాల నైపుణ్యం ద్వారా అవకాశాలను పొందేందుకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువసంఘం అనుమతిస్తుందన్నారు. పలు ప్రాంతాలను గురించి తెలుసుకోవటం, అవగాహన మెరుగుపరుచుకోవడం ద్వారా భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలను మరింతగా పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. యువ సంగం పర్యటనల ద్వారా, దీనిలో పాల్గొనేవారు స్థానిక వారసత్వం, భౌగోళికం, అభివృద్ధి మైలురాళ్ళు, వారి జత రాష్ట్రాలు ఇటీవల సాధించిన విజయాలను లోతుగా తెలుసుకుంటారన్నారు. ఐదు విస్తృత ప్రాంతాలలో పలు రకాలుగా అవగాహన మెరుగు పరుచుకోవడానికి ప్రోత్సహించ బడుతుందని, పర్యాటకం, సాంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజీ తదితర అంశాలపై అనుభవపూర్వకమైన అభ్యాసానికి తోడ్పడుతుందని చెప్పారు.

# గ్రామీణ విద్య అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు తోడ్పడాలి

**-రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పిలుపు**



ముషీరాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) :

దేశ ముఖచిత్రాన్ని మార్చగలిగేది విద్య మాత్రమేనని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను వెచ్చించాలని, ఒక్కో గ్రామాన్ని దత్తతకు తీసుకుని అన్నివిధాలా దన్నుగా నిలవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. హైసియా(హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్) అధ్యక్షులు ప్రశాంత్ నందెల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యా సదస్సు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సమానత్వ సాధనలో విద్య కీలకమని, హైదరాబాద్లో తరహా విద్య మారు మూల పల్లెల్లోనూ ఉండాలన్నారు. తమ ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ఇందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని కోరారు. తమ ప్రభుత్వం అభి వృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తోందని వివరించారు. హైసియా ఆధ్వర్యంలో అచ్చంపేట, ఆదిలాబాద్, ములుగు, భద్రాచలం వంటి అటవీ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం ఆదర్శనీయం అన్నారు. అటవీ శాఖ అభ్యంతరం పెడితే కంటైనర్ దవాఖాన, కంటైనర్ పాఠశాలను ప్రారంభించామని గుర్తుచేశారు. ములుగు కలెక్టర్ దివాకర్ టీఎస్ ప్రసంగిస్తూ మారుమూల ప్రాంతాల్లో సామాజిక కట్టుబాట్లు విద్యాభివృద్ధికి అవరోధంగా నిలుస్తున్నాయని చెప్పారు. బాలికలను బడికి పంపించడం కంటే ఇంటి పనులు చేయించడానికే ప్రాధాన్యమిస్తున్నారు. ఈ సమావేశంలో మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి పాల్గొన్నారు.

## రఘుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ

చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):



టిపిసిసి జాయింట్ కార్యదర్శి రఘుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రఘుపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల న్యాయవాది రామకృష్ణ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... రఘుపతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అయినా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# ఏఐవీఓట్ ఆధ్వర్యంలో పీజీఏ ఆఫ్ అమెరికా గోల్ఫ్ కోర్సులు




**ముషీరాబాద్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) :**

ఏఐవీఓట్ గోల్ఫ్, స్పోర్ట్స్ మేనేజ్మెంట్ ప్రైవేట్ ఆధ్వర్యంలో పీజీఏ యొక్క ప్రత్యేకమైన గోల్ఫ్ సౌకర్యం అభివృద్ధి భాగస్వామి షాపూర్జీ పల్లోంజీ రియల్ ఎస్టేట్ స్టోన్‌క్రాఫ్ట్ భాగస్వామ్యంతో దేశపు మొట్ట మొదటి పిజిఏ ఆఫ్ అమెరికా–బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించినట్లు ఏఐవీఓట్ గోల్ఫ్, స్పోర్ట్స్ మేనేజ్మెంట్ సీఈవో అలోక్ తివారీ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా బ్రాండ్ యొక్క ప్రతిష్టాత్మకమైన పిజిఏని భారత దేశానికి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రూప్ త్వస్టార్ గోల్ఫ్ దేశంలో కొత్త స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ గోల్ఫ్ కోర్స్ ముంబై, నవీ ముంబై, హైదరాబాద్‌లలో గోల్ఫ్ నైపుణ్యం కోసం కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రపంచస్థాయి డిజైన్, అత్యాధునిక సౌకర్యాలు, అసమానమైన సేవలను మిళితం చేస్తూ దేశంలో గోల్ఫ్ అభివృద్ధిలో గ్రౌండ్ బ్రేకింగ్ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ సహకారం వృత్తిపరమైన, ఔత్సాహిక గోల్ఫ్ క్రీడాకారులకు అందించే ఒక ప్రధాన గోల్ఫ్ గమ్యస్థానాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**(ప్రజా జ్యోతి అక్టోబర్19/ తల కొండపల్లి)**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ వాసి ఎండి షకీల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ . సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 3,000 ఉప్పల వెంకటేష్ 3000 ల చొప్పున 6,000 ఆరువేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మూజీబూర్ రహేమాన్, గోవర్ధన్ గౌడ్, దస్తగిరి, అభిలాష్ గౌడ్, పరంధాములు, యాదయ్య, రవి, సాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం







**– చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తా**
**– స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**చేవెళ్ల అక్టోబర్ 19(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ –బీజాపూర్ జాతీయ రహదారిపై బోనాలు డప్పు వాయిద్యాలు ఎడ్లబండ్లతో నిర్వహించిన ర్యాలీలో స్థానిక నేతలు నూతన మార్కెట్ కమిటీ సభ్యులు రైతులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు.అందుకు నిదర్శనం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పెంటయ్య గౌడ్ అన్నారు. కట్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా నాయకునిగా పనిచేసిన చైర్మన్ కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్నటువంటి చేవెళ్లను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి మార్కెట్ విషయంలో మంత్రివవర్గం దృష్టికి తీసుకెల్లి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చేవెళ్ల ప్రాంతంలో రైతులు కూరగాయలు ఎక్కువగా పండిస్తారన్నారు. అయితే ఎమ్మెల్యే మార్కెట్ యార్డుకు సంబంధించి కోల్డ్ స్టోరేజ్ కి ప్రపోజల్ పంపితే వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గతంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అప్పులకుప్పగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు సమయానికి జీతాలు అందుతున్న అన్నారు. ప్రస్తుతం కొంగరకలన్ లో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను రాజేంద్ర నగర్ కు తెస్తామన్నారు. రాజేంద్రనగర్ అన్నీ ప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతమన్నారు. ప్రజలు కొంగరకలాన్ వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉందన్నారు. మన్నెగూడ నుంచి తాండూర్ వరకు 400.20 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో రోడ్డు పనులను చేపట్టబోతున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరిని కలిశామన్నారు. ఆయన త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభమైతమని తెలియజేశారు. ఈ రోడ్డుపై వాహనాలు నడపాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడపాల్సిన పరిస్థితి ఉందని దాన్ని దృష్టిలో ఉంచుకొని తొందరగా రోడ్డు నిర్మానం చేపట్టాలని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ముడిమ్యాల్ పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, నాయకులు పాండు యాదవ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి







**-విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్**
**-దేవాలయాలపై దాడులకు వ్యతిరేకంగా విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ నిరసన**

**ఘట్కేసర్, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి) :**

సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక తెలుగు బిడ్డ అయ్యి కూడా మన హిందూ దేవాలయాలపై జరిగే దాడులకు స్పందించడం లేదంటే ప్రభుత్వ అసమర్థత బయట పడుతుందని అన్నారు. దాడులు కుట్ర పూరితంగా కావాలనే జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక దేవాలయంపై ఇలాంటి దాడులు జరిపి పిచ్చివాడు చేసాడని చేతులు దులిపేసుకుంటున్నారని మండి పడ్డారు. వెంటనే ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ అధ్యక్షులు పెద్ద బోయిన అరవింద్, ఉపాధ్యక్షులు మహేందర్, సంయోజక కార్యదర్శి శ్రీనివాస్ చారి, విశ్వహిందూ పరిషత్ సంయోజక్ సదానంద్, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు గణేష్, గోరక్షక్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, కార్యకర్తలు ఉదయ్, శ్రావణ్, దీపక్, అభినవ్, విజయ్, నరేష్, రామ్ రతన్, కృష్ణ, రాహుల్, శివ, నరసింహ, మధు, పవన్, పి.శ్రీరాములు, యు రాజేష్, లంబ శ్రీనివాస్, వి అశోక్, ఎల్ ప్రవీణ్, బి.విజయ్, వేముల జనార్ధన్, శివ, జోష్న, బంటి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తూ ఆందోళన



**-నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):**

భాగ్యనగరంలో తరచూ హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని హిందువుల మనోభావాలకు విఘాతం కలిగిస్తే ఇక ఊరుకునేది లేదని భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేశాయి. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భాగ్యనగరంలోని సికింద్రాబాద్ లో గల ముత్యాలమ్మ దేవాలయంలోకి చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు 167 జాతీయ రహదారిపై ఆందోళనకు దిగి నిరసన చేపట్టారు. హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడ్డా వ్యక్తులను మతిస్థిమితం లేని వ్యక్తులుగా చిత్రీకరించడం తగదని, విగ్రహాలను ధ్వంసం చేయడంతో పాటు రోజురోజుకు హిందువులపై దాడులకు పాల్పడుతున్న మతోన్మాదులపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై,హిందువులపై దాడులు జరుగుతుంటే రాజకీయ ప్రముఖులు మాత్రం వాళు హిందువులు కానట్లు తమ తమ పార్టీలను పట్టుకొని వేలాడటం సిగ్గుచేటని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కె.సత్యనారాయణ గౌడ్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్ మాట్లాడుతూ ముత్యాలమ్మ దేవాలయంలో ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన విగ్రహాల ధ్వంసం ఘటనతో యావత్ హిందూ సమాజం మనోభావాలు దెబ్బతిన్నాయని ఘటనను తీవ్రంగ ఖండిస్తున్నామని దాడికి పాల్పడ్డ మతోన్మాదులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి భాగ్యనగరంలో హిందూ దేవాలయాలపై దాడిలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తాసిల్దార్ ఏ.సతీష్ కుమార్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డికి వాళ్లు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా ధర్మ ప్రచార ప్రముక్ భాస్కర్ రెడ్డి, రాహుల్,నరేష్, మూర్తి, అక్షయ్,నాగరాజ్, శివ,మహేష్, అమ్రేష్,నవీన్,భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,మండల అధ్యక్షులు కర్ని శ్రీను, గొల్లపల్లి కురుమయ్య,బీజేవైఎం మహేష్ సాగర్, పూల శ్రీను,బొంబాయి రాజు, అయ్యప్ప సేవా సమితి అశోక్ గౌడ్, గురు స్వామి, అనిల్‌గౌడ్ గురు స్వామి, శివరాములు, నరసింహారెడ్డి,రాజు, ఏబీవీపీ వినయ్, వంశీ, సంజు, ప్రవీణ్(దేశ ), శ్రీను, నరసింహ, హరీష్, రమేష్,అనిల్,అంజి,రవితేజ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**-ఎస్సై వెంకట్ రెడ్డి**

**-పేకాట ఆడుతూ పట్టు బడ్డ ఆరు మంది పై కేసు నమోదు**



**సిర్గాపూర్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని రాత్రి 8 గంటలకు అంతర్గామా గ్రామ శివారు లో ఈగల్ కుచ్చ వద్ద పేకాట ఆడుతున్నారని సిర్గాపూర్ పోలీసులకు నమ్మదగిన సమచారం రావడంతో వెంటనే ఎస్సైవేంకట్ రెడ్డి సిబ్బంది ఏఎస్ఐ రవీందర్.ప్రవీణ్ ,సర్ధార్ కలిసి దాడి నిర్వహించారు. అందులో 6 మంది పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగింది. కుర్మా కృష్ణ గొండ, మహిపాల్ పటిల్ రమేష్, వడ్ల దిగంబర్, మాల రాములు, ఎర్రోళ్ల యేసప్ప, గాండ్ల విఠల్ వారి వద్ద మొత్తం 5180/- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తర్వాత వారిని కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతోందని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సై వెంకట్ రెడ్డి మట్కాడుతూ....దీపావళి పండగ ఉందని ఇప్పటి నుంచి ఎవరైన పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కడ్పల్ ఎంపిపిఎస్ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్





**సిర్గాపూర్ అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ ఎంపిపిఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు బన్సిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు తల్లిదండ్రులు టీవీ, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచి, విద్యార్థులకు పాఠశాలలో రాయించిన హోమ్ వర్కును తల్లిదండ్రులు దగ్గరుండి చేయించాలన్నారు. అలాగే పిల్లలకు చుదువు ఇష్టంగా నేర్పించాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన అంశంపై విద్యార్థులకు అర్థమయ్యిందా కాలేదా అన్నా దానిపై అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమం తప్పకుండ పాఠశాలకు పంపాలన్నరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.